# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ సోమవారం, 24 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 228 పేజీలు 06 వెల : 6/-


## ఉగాది నుంచి సన్నబియ్యం..



మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉగాది(ఈ నెల 30) నుంచి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని సివిల్ సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం దక్కన్ ఫ్యాక్టరీ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీడీఎస్ ద్వారా సన్నబియ్యం పంపిణీకి నిర్ణయించినట్టు తెలిపారు. ఈ మేరకు జిల్లాల్లో అన్ని ఏర్పాట్లుచేయాలని కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు.


## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

సోదర భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది




6లో..

## మళ్లీ బర్డ్‌ఫ్లూ కలకలం




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో మళ్లీ బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. దాదాపు నెల రోజుల క్రితం ఆంధ్ర ప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లకు సోకిందన్న సమాచారంతో సరిహద్దులో నిఘా పెట్టి తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది. తాజాగా నల్గొండ జిల్లాలో కోళ్ల ఫామ్‌లలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ పాజిటివ్ నిర్ధారణ కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ శివారులోని చిట్యాల మండలం గుండ్రాంపల్లి కోళ్ల ఫామ్‌లో సుమారు రెండు లక్షల కోళ్లను చంపి వాటిని నాలుగు అడుగుల లోతు గుంత తీసి జెసిబి సహాయంతో పూడ్చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కోళ్ల పామ్‌లలో పరీక్షలు నిర్వహించాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బర్డ్ ఫ్లూ ఉన్న కోళ్ల ఫామ్‌కు పది కిలోమీటర్ల పరిధిని రెడ్ జోన్‌గా పరిగణిస్తున్నామని, ఆ ప్రాంతాన్ని మూడు జోన్‌లుగా విభజించి పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. హైదరాబాద్ శివారులో బర్డ్ ఫ్లూ కలకలం రేపడంతో విక్రయాలు భారీగా తగ్గాయి. చేపలు, మటన్‌కు గిరాకీ పెరిగింది.

# ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?



**తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న కాంగ్రెస్,బిజెపిలు**

**ఏం తెలవనోడు కూడా కెసిఆర్ గురించి పేలుతుండు జానెడున్నోడు..**

**మూడు ఫీట్లున్నోడు ఎగిరెగిరి పడుతుండు**

**కరీంనగర్ కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇయ్యాల భూ మికి జానెడున్నోడు, మూడు ఫీట్లున్నోడు ఎగిరెగిరి పడుతున్నడని కాంగ్రెస్, బిజెపిలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జి ల్లా పార్టీ కార్యకర్తల సమావేశం కరీంనగర్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. తెలంగాణ గురించి ఏం తెల్వనోడు కూడా కేసీఆర్ ఏంజేసిండని మాట్లాడుతున్నరని ఎద్దేవా చేశారు. కాలం మనది కానప్పుడు వానపాములు కూడా నాగుపాములై బుసలు కొడుతుంటే చూడాలని, గ్రామ సింహాలు కూడా సిం హాల లెక్క గర్జిస్తుంటే చూడాలని వ్యాఖ్యానించారు. ఆ రెండూ పార్టీలు తెలంగాణ ప్రజలను ఏళ్లుగా మోసం చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఏండ్లకేండ్లు ఈ ప్రాంతాన్ని పాలించిన కాంగ్రెస్ తెలంగాణకు అడుగడుగునా అన్యాయమే చేశాయని, ఈ రెండూ దొందూదొందేనని మర్శించారు. తెలంగాణ ప్రజల కోసం మళ్ళీ గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27 తరువాత కొత్త సభ్యులను చేర్చుకుందామని అన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా మోదీ ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 15 లక్షల చొప్పున వేస్తానని అ న్నారని, మరి మీ ఖాతాల్లోకి రూ.15లక్షలు వచ్చినయా? అని కెటిఆర్ ప్రశ్నించారు. 1998లో ఒక ఓటు వేయండి.. రెండు రాష్ట్రాలు ఇస్తమని బిజెపి కాకినాడలో ఒక తీ ర్మానం చేసిందని, మరి బిజెపి రాష్ట్రం ఇచ్చిందా..? ఇయ్యలే. కాకినాడ తీర్మానాన్ని కాకి ఎత్తుకుపోయింది. బిజెపి అయ్యాల్నే అట్ల మోసం చేసిందని ఆరోపించారు. ఇక కాంగ్రెస్ మోసం గురించి చెప్పనక్కర లేదని, ఆ పార్టీ మొదటి నుంచి తెలంగాణను మోసం చేస్తూనే వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తమని చెప్పిన ఓట్లేసింద్రు. ఇందిరమ్మ రాజ్యంల ఎంత అరాచకం జరిగిందో కొందరు మర్చిపోయినట్లున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా..అని మండిపడ్డారు.

### పోరాటాల పురిటిగడ్డ ఈ కరీంనగర్

కెసిఆర్‌కు కరీంనగర్ జిల్లా అంటే సెంటిమెంటని, ఇక్కడి నుంచి ఏ పని మొదలుపెట్టినా విజయవంతం అయితదినే విశ్వాసం ఉన్నదని, కాబట్టే పార్టీ పెట్టిన తర్వాత మొదటి బహిరంగ సభ సింహగర్జన 2001 మే 17న ఎస్ఆర్ఆర్ కాలేజీలో పెట్టారని చెప్పారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన గడ్డ కరీంనగర్ గడ్డ అని గుర్తు చే శారు. కరీంనగర్ నుంచి ఏ పని మొదలుపెట్టినా విజయవంతం అయితదని, అందుకే పార్టీ కార్యకర్తల తొలి సమావేశాన్ని కూడా కరీంనగర్లోనే పెట్టామని చెప్పారు. బిఆర్ఎస్ ఒక ప్రత్యేకమైన పార్టీ అని, ఈ దేశంలో ఎన్నో పార్టీలు పుట్టినయ్..మాయమైపోయినయ్ అని, ఉద్యమ పార్టీగా పుట్టి పదేళ్లు అధికార పార్టీగా వెలుగొందిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు.

### మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించాలి

విగ్రహాల ఆవిష్కరణపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని మహనీయుల విగ్రహాలను సైతం రాజకీయం చేయడం కాంగ్రెస్‌కే చెల్లిందని కెటిఆర్ అన్నారు.

## నేటి పాలకులు బ్రిటిష్ వారి కంటే అధ్వానం : కేజ్రీవాల్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భగత్ సింగ్, అంబేద్కర్ వారసత్వాన్ని బీజేపీ విస్మరిస్తోందని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ ప్రధాన కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. నేటి పాలకులు బ్రిటిష్ వారి కంటే అధ్వానంగా ఉన్నారని బీజేపీపై విమర్శలు చేశారు. భగత్ సింగ్, అంబేద్కర్ కలలను నెరవేర్చడానికే తాము రాజకీయాల్లోకి వచ్చామని, అధికారం కోసం కాదని వ్యాఖ్యానించారు.

## 28న రైతుల దేశవ్యాప్త నిరసన

### సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు.. పంజాబ్ పోలీసుల చర్యపై ఆగ్రహం



**చండీగఢ్ :** డిమాండ్ల సాధనకు ఆందోళన చేస్తున్న రైతుల పట్ల పంజాబ్ పోలీసుల వైఖరిని నిరసిస్తూ మార్చి 28న దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జాతీయ సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది. సమస్యల సాధనకు ఆందోళన చేస్తున్న రైతులపై పంజాబ్ పోలీసులు అణచివేత విధానాన్ని అవలంబించారని ఎస్‌కేఎం ఆరోపించింది. పోలీసుల వైఖరిని నిరసిస్తూ కిసాన్ మోర్చా, ఎస్‌కేఎం (రాజకీయేతర) తదితర రైతు సంఘాలు ఐక్యంగా ముందుకు వచ్చి అణచివేతపై పోరాటానికి దిగాలని విజ్ఞప్తి చేసింది. భగవంత్ మాన్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతు నేతలు జగ్జీత్ సింగ్ దల్లేవాల్, శర్వణ్ సింగ్ పాంథేర్‌తో పాటు 350 మందిని అరెస్ట్ చేసిందని ఆరోపించింది.

TIMES OF VARTHA (24-03-2025)_times of varha main (13-2).qxd 3/24/2025 8:30 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
24-03-2025



## మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష విజయవంతం

### ప్రతిభా పరీక్షలు విద్యార్థుల భయాన్ని తొలగిస్తాయి.

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు.



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విఆర్కె అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షలో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ ఎంసెట్,నీట్ పరీక్షలకు పోటీ తీవ్రంగా పెరిగిపోవడం జరిగిందని సరైన ప్రణాళిక తో ముందుకు వెళ్తేనే మంచి కళాశాలల్లో సీటు పొందడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ పరీక్ష నిర్వహించడానికి సహకరించిన విఆర్ కె విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జాలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్న వయసులోనే లక్షల రూపాయల ప్యాకేజీని ఇంజనీరింగ్ విద్యార్థులు పొందు తున్నారని,దాని కోసం సరియైన గైడెన్స్ తీసుకుని విద్యార్థులు జీవితాలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుకోవాలన్నారు. పరీక్ష అంటే భయాన్ని వదిలి అనుకూల వాతావరణం పెం పొందించు కుంటే ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించవచ్చునని సూచించారు. ఎస్ఆర్ కె ప్రిన్సిపాల్ దత్తాద్రి, కోఆర్డినేటర్ నవీన్,టీఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకట రమణ, అధ్యాపకులు గోవర్ధన్ రెడ్డి,శ్రీధర్, నరేష్, ధర్మపురి, శేఖర్, నవీన్, శ్రీ వాణీలు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని 18వ వార్డ్ అంబేద్కర్ కాలనీ శ్రీనివాస్ క్యాంప్ రోడ్డులో గల పోచమ్మ ఆలయం వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోసరపు అబ్బయ్య,సాటపురపు సాయిలు,దండు లాలయ్య,సుందు పోశెట్టి, లింగడోల్లా గంగాధర్,పెద్దింటి దేవదాస్,పర్వకొల్ల సాయిలు పాల్గొన్నారు.

## వైస్ ఛాన్సలర్‌ను సన్మానించి ఇందూర్ యాజమాన్యం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వై. ఎల్ శ్రీనివాస్ ను బోధన్ కు చెందిన ఇందూర్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ ట్రాస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, కొడాలి లావణ్య లక్ష్మీ ఆదివారం ఘనంగా సన్మానించారు. బోధన్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ గిరిజన వర్శిటీ వైస్ ఛాన్సలర్ గా నియమింప బడటం జిల్లాకు గర్వ కారణం అన్నారు. వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ దంపతులను సన్మానించారు. సాలుర మండల తహ సీల్దార్ శశి భూషణ్ ,వర్ని డిప్యూటీ తహసీల్దార్ మమత, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసుద్దీన్, ఇంధూర్ పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జి స్వాతి అంజలి, లావణ్య ,అంజలి విద్యావికాస్ డైరెక్టర్ శ్రీనివాస్ ,నరసింహారెడ్డి ,గంగా శంకర్,గణపతి రెడ్డి అడ్లూరి శ్రీనివాస్ ఉన్నారు.

## సూపర్ మార్కెట్ సీజ్ చేసిన అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఆస్తి పన్నుల వసూలు లో బోధన్ మున్సిపల్ అధికారులు జోరు పెంచారు. పాత బస్టాండ్ ప్రాంతం లోని కె. కె సూపర్ మార్కెట్ కు సీజ్ చేశారు. 3,16,629రూపాయలు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాల్సిఉంది. పలు మార్లు బకాయిలు చెల్లించాలని నోటీసులు జారీ చేసిన ఫలితం లేకుండా పోవడంతో షాప్ ను మున్సిపల్ సిబ్బంది సీజ్ చేశారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు

### ఆకుల పాపయ్య, వేల్పురు భూమయ్య డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ ధర్పల్లి





అకాల వర్షాలు వడగండ్ల వాన, ఎండిన పంటలను ధర్పల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ఏఐకేఎంఎస్ ప్రతినిధి బృందం పర్యటించి పంటలను పర్యవేక్షించారు. అనంతరం ఆకుల పాపయ్య మాట్లాడుతూ పుట్టేడు కష్టాలతో అప్పులు సైతం చేసి రైతులు వేసుకున్న వరి పొలాలు నీళ్లు అందక ఎండు తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నరాని ఆయన అన్నారు. దీనితో పాటు అకాల వర్షాలు వడగండ్ల వాన మూలంగా రైతుల పంటలు నాశనమయ్యాయి అని అన్నారు. రూరల్ ప్రాంతాల్లో ముఖ్యంగా మోపాల్, డిచ్పల్లి, ఇందల వాయి, ధర్పల్లి, సిరికొండ, ప్రాంతాల్లో కాలువలు లేక నీరు రాక బోర్లపైనే ఆధారపడి రైతులు పంటలు వేస్తున్నారనివారు అన్నారు. ఒకేసారి భూగర్భ జలాలు అడుగంటి బోర్లు దెబ్బ తీయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంచిప్ప రిజర్వాయర్ నుంచి 3.5 టిఎంసి ల నీళ్ళని అందిస్తామని చెప్పి ఏళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు సుక్కనీరు అందించలేదు అని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 21 ప్యాకేజీ పథకాన్ని అమలు పరిచి నట్లయితే రూరల్ ప్రాంతంలో 80వేల ఎకరాలుకు నీరు అందు తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి నీళ్లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన అన్నారు. రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్రం దిగివచ్చి రైతులకు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు పరచడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఎంఎస్పిని పార్లమెంట్లో చట్టాన్ని చేసి అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను దొడ్డిదారిన నూతన వ్యవసాయ మార్కెట్ విధానం ద్వారా అమలు పరచడానికి ప్రయ త్నిస్తోందని ఆయన అన్నారు. వెంటనే వాటిని వెనక్కి తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో 2వేల ఎకరాల పైచిలుకు పంటలు ఎండి నష్టపోతుంటే కేవలం 876 ఎకరాలు మాత్రమే నష్ట పోయాయని అధికారులు అనడం హాస్యా స్పదంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి ఎకరాకు 30 వేల రూ పాయలు నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్వామి వారి కళ్యాణం చూస్తే సకల పాపాలు మాయం





### కమనీయం... కడు రమనీయం శ్రీవారి కల్యాణం

### దేవనాథ జీయర్ స్వామి, గంగోత్రి రామానుజదాసు స్వామి

### శ్రీవారి కల్యాణ వేడుకల్లో నాట్యమాడిన దిల్ రాజు దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చర్

స్వామి వారి కళ్యాణం అంటే లోక కళ్యాణం అని, స్వామి వారి కళ్యాణం చూస్తేనే సకల పాపాలు పోతాయని దేవనాథ జీయర్ స్వామి, గంగోత్రి రామానుజదాసు స్వామి అన్నారు. మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి లో గల ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ రోజు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి కళ్యాణంలో పాల్గొంటే కన్యాదాన ఫలం వస్తుందని దేవనాథ జీయర్ స్వామి వారు అన్నారు. ఉదయం యజ్ఞ కార్యక్రమం ముగిసిన తరువాత స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పరిసరాలు భక్తులతో నిండిపోయింది. ఇందులో భాగంగా దిల్ రాజు దంపతులు భక్తి పరవశంతో నాట్యమాడి భక్తులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమాల్లో దేవనాథ జీయరు స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజదాస్ స్వామి, ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, స్వామి వారి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సినీ ప్రముఖులు దర్శకులు వంశీ పైడిపల్లి, సతీష్ వెగ్నేష, జబర్దస్త్ వేణు (బలగం), రచయిత చిన్ని కృష్ణ, నటులు బలగం మైమ్ మధు, సురేందర్ రెడ్డి, శిరీష్, నర్సింహారెడ్డి, విజయసింహ రెడ్డి, ఎంపీటీసీ రాములు, పృథ్వీ, నర్సారెడ్డి, ప్రసాద్, రాజేశ్వర్, రమేష్, భాస్కర్, నరేందర్, మురళి, రాజేశ్వర్, యాజ్ఞాచార్యులు శిఖామణి, సత్యనారాయణ స్వామి, శ్రీకర్ కుమారాచార్యులు, రోహిత్ కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాల్లో విద్యా కాషాయికరణకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

### పీ.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యలో మత జోక్యాన్ని తీసుకువచ్చే నూతన జాతీయ విద్యా విధానం 2020, యుజిసి ముసాయిదా 2025 లకు వ్యతిరేకంగా ను కామ్రేడ్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థి యువతకు పిలుపునిచ్చారు. కామ్రేడ్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోట గల్లి, సాయి రెడ్డి పెట్రోల్ బంకు వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పి డి ఎస్ యూ, పి వై ఎల్, ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దోపిడీ వ్యవస్థ పోవాలని, పరాయి పాలన ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయంలో దేశ స్వాతంత్రం సమానత్వం కై కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. వారు మరణించి 94 సంవత్సరాలు గడుస్తున్నా వారి ఆశయాలు ఇంకా సజీవంగానే ఉన్నాయని, నేడు దేశంలో స్వదేశీ పాలకులు ఈ దేశ వనరులను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని, దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, విద్యను మొత్తం కాషాయీకరిస్తూ నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చారని, యూజీసీలో కూడా అనేక మార్పులు చేస్తున్నారని పేద బడుగు బలహీన వర్గాలకు ఉన్నత చదువులు దూరం చేయడానికి విద్యలో అనేక పాలసీలను తీసుకువస్తున్నారని అన్నారు. పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెరిగిపోయిందని, లౌకిక స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారని, విద్య నిరుద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని విద్యార్థులకు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, మానవ హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి జి. రమేష్, మాజీ పి వై ఎల్ నాయకులు మల్లికార్జున్, న్యాయవాది జి. అన్వేష్, పి డి ఎస్ యూ నాయకులు సాయి కిరణ్, నందేవ్, రాహుల్, బస్వరాజు, యువ, ఐఎఫ్టియు నాయకులు మోహన్, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

### జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి

### భగత్ సింగ్ కు భారత రత్న ప్రకటించాలి

### భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో

### నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురామ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రఘురాం అన్నారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా నగరంలోని సాయి రెడ్డి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ భగత్ భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28న కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడన్నారు. 3 సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుంచి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి ప్రతి రగిలించిన యోధుడని కొనియాడారు. భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక, దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దా డారన్నారు. మార్చి 23,1931 రాత్రి 7:30 గంటలకు అసువులు బాశారని వివరించారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని నిల్చోబెట్టి ఉరి తీసిందని, ఉరికొయ్య ముందు ఆ ముగ్గురు నిల్చుని ఏ మాత్రం భయపడలేదన్నారు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరిందన్నారు. వారి స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి,యువత పోరాడాలని,నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, కార్యదర్శి రంజిత్,నాయకులు నవీన్ కృష్ణ,సుభొద్,ప్రదీప్,రమేష్,శివాజీ తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-03-2025
3

# బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారుల నియామకం

### నూతన ఎన్నికల షెడ్యూల్ ప్రకటన

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరపు ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ముఖ్య ఎన్నికల అధికారిగా ఎర్రం విగ్నేష్, ఎన్నికల అధికారులుగా జి. మధుసూదన్ గౌడ్, బిట్ల రవి లను నియమిస్తూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ఆదివారం బార్ అసోసియేషన్ హాల్లో నియామక పత్రాలు అందజేశారు. శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, ఇతర సభ్యుల సమక్షంలో హైదరాబాద్ లో అసోసియేషన్ అధ్యక్షునితో జరిగిన సమావేశంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారులను నియమిస్తూ జరగబోయే ఎన్నికలను షెడ్యూల్ రీ షెడ్యూల్ చేస్తూ ఏప్రిల్ 11వ తేదీన ఎన్నికల నిర్వహించాలని ఉత్తరులను జారీ చేసినట్లు పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ కు, నిజామాబాద్ అసోసియేషన్ మధ్య సమాచార లోపంతో అడహాక్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఎన్నికలు పూర్తిగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించాలని, ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గం వివ రాలను రాష్ట్ర బార్ కౌన్సిల్ సమర్పించాలని బార్ అసోసి యేషన్ ను కోరారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల నియమ నిబంధనలకు అనుగునంగా ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల అధికారులు జిల్లా కోర్టు ఆవరణం లోని బార్ అసోసియేషన్ లో నిర్వహించబడ తాయని, బార్ అసోసియేషన్ న్యాయవాదులు పట్ల గౌరవం ఉన్నదని, సభ్యులందరి సహకారంతో ఎన్నికలు నిర్వహి స్తామన్నారు. కనుక న్యాయవాదులందరూ ఎన్నికల్లో పాల్గొని విజయవంతం చేయాలని జగన్ కోరారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ కార్యర్శి వసంతరావు, ఉపాధ్యక్షులు పెండెం రాజు,కోశాధికారి ఎ. దీపక్, గ్రంథాలయ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు పడిగెల వెంకటేశ్వర్, శివాజీ భోస్లె రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన బిట్ల రవి గత ఎనిమిదో తారీఖున మనస్థాపానికి గురై మృతి చెందాడు. తనతో చదువుకున్న చిన్ననాటి మిత్రులు తమ వంతుగా తలా కొంత పోగు చేసి పదివేల రూపాయలు 50 కిలోల బియ్యం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సుధాకర్, కాముని కృష్ణ, గుర్జకుంట స్వామి,రవి,నర్సారెడ్డి,శ్రీధర్,రాజయ్య,భూపతి నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## గాంధారి మార్కండేయ ఆలయ నిర్మాణానికి విరాళం



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో ఉన్న మార్కండేయ ఆలయ నిర్మాణానికి గాంధారి సొసైటీ డైరెక్టర్ తాడ్వాయి సంతోష్ విరాళం 51000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేవుళ్ళ లో తనకు నచ్చే ఇష్టదైవం శివుడని,అందులో శివలింగానికి తాను నిష్ఠతో ఉపవాసలు కూడా ఉంటానని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్బంగా పద్మశాలి ఆలయ కమిటీ నిర్వహుకులు ఆయనకు ప్రతేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్మాణ కమిటీ మెంబెర్స్ బండి రాజులు, మామిడి శ్రీనివాస్,సత్యం, శివకుమార్,నారాయణ, రాజేందర్,లక్ష్మణ్, కృష్ణ, శంకర్ పాల్గొన్నారు

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

### పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి జి.సురేష్

టైమ్స్ అఫ్ వార్త - సదాశివనగర్

భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ దేవ్ లు స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి యస్ యూ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి లో గల భగత్ సింగ్ విగ్రహానికి శనివారం 94వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని భగత్ సింగ్ 94వవర్ధంతి లో ఆయన అన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు, సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు దేవిసింగ్, పిడిఎస్యు జిల్లా నాయకులు రాకేష్ ,శేఖర్,శ్రీకాంత్ ,శివాజీ, అరవింద్, పార్టీ మండల నాయకులు పోశాద్రి,తదితరులు పాల్గొన్నారు.




## సిద్దాపూర్‌లో ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్‌ల వర్ధంతి



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ సిద్దాపూర్ గ్రామ యువత వారి దేశభక్తిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ యూత్ ఉపాధ్యక్షులు జీవ జీవన్ మాట్లాడుతూ,దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన ఈ ముగ్గురు యువకుల త్యాగాలను కొనియాడారు.వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ, దేశం కోసం పనిచేస్తామని యువత ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ ప్రధాన కార్యదర్శి కానా సింగ్ (గలాయి) మరియు ఇతర యువకులు ఆదిత్య అభయ్ సింగ్, జైల్ సింగ్, గురుదాస్, శేఖర్ తదితరులు దేశభక్తిని చాటారు.ఈ సందర్భంగా జీవ జీవన్ మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ లు కేవలం 23 సంవత్సరాల వయస్సులోనే దేశం కోసం ప్రాణాలర్పించారని,వారి త్యాగం యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించడం ద్వారానే వారికి నిజమైన నివాళి అర్పించగలమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు దేశభక్తి గీతాలు ఆలపించారు మరియు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల జీవిత చరిత్రలను స్మరించుకున్నారు. దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన ఈ ముగ్గురు అమరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని వారు అన్నారు.ఈ సందర్భంగా యువకులు దేశం కోసం పాటుపడతామని, వారి ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## గాంధారిలో శ్రీజగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి విరాళాలు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ జగదాంబ మాత మరియు శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యుడు హెమ్ సింగ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గండివేట్ కు చెందిన ఎక్స్ సొసైటీ చైర్మన్ రాంజీ నాయక్,అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగాధర్ మరియు తాండ పెద్ద నాయకులు,కారోబార్,గండివేట్ తాండ ప్రజలు అందరు కలిసి విరాళం 50000/-రూపాయలు అందించారని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు గండివేట్ తాండ ప్రజల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## పెద్దమల్లారెడ్డిలో ఘనంగా దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్





భిక్కనూర్ మండల పెద్దమల్లారెడ్డి గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహ కురుమ ఆవిష్కరించారు. డోలు చప్పుళ్ళతో డీజే పాటల నృత్యాల నడుమ గ్రామ ప్రధాన రహదారి గుండా ర్యాలీగా విగ్రహం వద్దకు చేరుకొని కురుమ సంఘం నాయకులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించి ఆ మహనీయుని గొప్పతనం గూర్చి మాట్లాడారు. అనంతరం కేవైసీఎస్ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల స్వామిమాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. ఆ పోరాట యోధున్ని స్ఫూర్తిగా తీసుకొని మనమందరం ముందుకు నడవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కేవైసీఎస్ అధ్యక్షుడు మామిడి సంజీవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోళ్ల మహేష్,వెంకాయల రవి, గ్రామ అధ్యక్షులు చెట్కూరి భూపాల్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహిపాల్, ఎర్రోళ్ల పోచయ్య, మల్లయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.


## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక




టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . గౌరవాధ్యక్షులుగా వడ్ల రాజేందర్, అధ్యక్షులుగా వడ్ల మురళి, ప్రధాన కార్యదర్శిగా వడ్ల లింగం, కోశాధికారిగా వంగాల రవి, ఉపాధ్యక్షులుగా వడ్ల శ్రీనివాస్, వడ్ల మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత కార్యవర్గం సభ్యులు ఇన్ని రోజులు సేవ చేసినందుకు గాను వారికి సన్మానించారు. అలాగే కొత్త కార్యవర్గానికి కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘా సభ్యులు ఉప్పల శ్రీనివాస్, వంగాల గంగాధర్ వడ్ల బాలరాజ్, వంగల గంగాకిషన్,వడ్ల వెంకటేష్ వడ్ల రాజమహేందర్ బాలచంద్రం, వడ్ల నర్సింలు, ఉమా శేఖర్, భాస్కర్, వేణు, వంశీ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కు పంపిణీ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోనితన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 55 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు లబ్ధిదారుల వివరాలు... బాన్సువాడ పట్టణంలోని 24 మంది లబ్ధిదారులకు రూ.24,02,784/,-బాన్సువాడ గ్రామీణ మండలం 31 మంది లబ్ధిదారులకు రూ.31,03,596/-,మొత్తం 55 లబ్ధిదారులకు రూ.55,06,380/- పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తోపాటు బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ముదిరాజ్ సదర్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలం సిద్ధ రామేశ్వర్ నగర్ ముదిరాజ్ సదర్ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నర్సంపేట స్వామి,ఉపాధ్యక్షులుగా బోయిని బలరాం, కార్యదర్శిగా పుట్నాల శ్రీనివాస్, కోశాధికారిగా బోయిన సిద్ధరాములును ఎన్నుకున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-03-2025


# ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

**చదువు ఒకటే లోకం .. క్రీడలూ ప్రాముఖ్యమే**

**గౌరవ మర్యాదలు మన ఇంటి నుంచే నేర్పించాలి**

**టైక్వాండో కలర్ బెల్ట్ ప్రధానోత్సవంలో జడ్జ్ సునీత కుంచాల**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్





ఏదైనా సాధించాలంటే మనిషికి కావాల్సింది ఆరోగ్యం అని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటే దేన్నైనా సాధించగలుగుతామని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ జిల్లా అమేచూర్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మాధవ నగర్ లోని బిఎల్ఎన్ గార్డెన్ లో నిర్వహించిన టైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ లో అర్హత సాధించిన వారికి బెల్ట్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ కంచిపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జ్ మాట్లాడుతూ మనకు చేతనైనంత వరకు ఏదో ఒక వ్యాయామాన్ని సాధన చేస్తూ ఆరోగ్యాన్ని పదిల పరుచుకోవాలని సూచించారు. వయసు మించిపోయింది ఇంకేముందిలే అనుకొని ప్రయత్నాలు విరమించుకోవద్దని సూచించారు. నిరంతరం ఏదో ఒక క్రీడను సాధన చేయడం తో పాటు వ్యాయామాన్ని అలవాటుగా అలవర్చుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి ఆత్మరక్షణ కలిగించే టైక్వాండో క్రీడ పట్ల తమ పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. కేవలం చదువులకే పరిమితం చేస్తూ క్రీడల పట్ల అవగాహన లేకుండా పిల్లలను తయారు చేయడం సరికాదన్నారు. క్రీడలలో ప్రాతినిధ్యం వహించడంతో సబ్జెక్టుల్లో వెనుకబడిపోతారని ఉద్దేశంతో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్స హించడం లేదన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇంత పెద్ద సంఖ్య లో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ లో తమ పిల్లలను చేర్పించడం గొప్ప విషయం అన్నారు. నేటి రోజుల్లో చదువు ఒకటే లోకం కాదు అనే విషయాన్ని సమాజం గ్రహించాలన్నారు. పిల్లల అభిరుచులను తీర్చడంలో తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహాన్ని చూపిస్తారని, అందులో ఏది సరైనదో గుర్తించి వారిని అందులో ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా మైనర్ పిల్లలు నేటి రోజుల్లో వాహనాలు నడుపుతున్న పరిస్థితులు చాలా భయాందోళనకు గురి చేస్తున్నాయన్నారు. అతి చిన్న వయసులోనే తమ పిల్లలు వాహనాలు నడపడాన్ని చూస్తున్న తల్లిదండ్రులు సంబర పడుతున్న సందర్భాలు లేకపోలేద న్నారు. కానీ దేనికైనా ఒక నిర్దిష్ట సమయం, వయసు ఉ ంటుందనే విషయాన్ని తల్లి దండ్రులు గ్రహించాలన్నారు. డ్రైవింగ్ విషయంలో 18 ఏళ్ల వయసు దాటిన వారిని లైసెన్స్ అర్హత కల్పిస్తుందని, ఆ వయసు తర్వాత వారు నిర్ణయాలను జడ్జిమెంట్ చేసే స్థోమత ఉంటుందని ఆ వయసును నిర్ణయించిందని తెలిపారు. అంతకు ముందు వయసులో అం తగా ఆలోచించే పరిస్థితులు ఉండవని వివరించారు. మైనర్లు వాహనాలు నడిపితే అనుకోకూడని సంఘటన సంభవిస్తే ఆ వాహనదారుని కి జైలు శిక్ష తప్పదని మరోసారి గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఎన్నో సందర్భాల్లో ప్రస్తావించిన ప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా కన్న తల్లిదండ్రులకు తీరని శోకం మిగిలిపోతుందని తెలిపారు. అలాంటి పరిస్థితులను మన చేతులారా కొని తెచ్చుకోవద్దని హితవు పలికారు. అంతేకాకుండా మన పిల్లలకు పెద్దలను గౌరవించే విషయంలో తల్లిదండ్రులు మంచి ప్రవర్తన, నడవడిని నేర్పించాలన్నారు. నేటి రోజుల్లో తమ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో చూడలేక వృద్ధాశ్రమాల్లో ఉంచుతున్న దుస్థితిని మనం చూస్తున్నామన్నారు. అలాంటి విలువలను మన పిల్లలకు నేర్పించాలని సూచించారు. అప్పుడే సమాజంలో సరైన నడవడితో మన పిల్లలు మార్గదర్శకులుగా ఉంటారన్నారు. విలువలతో పాటు మంచి చెడులను నేర్పించి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. తమ పిల్లలను గారాభం చేయడం మంచిదే కానీ పరిమితిని దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలన్నారు. ఇందులో భాగంగా బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ లో అర్హత సాధించిన వారిని అభినందించారు. విద్యార్థులను టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ లో తీర్చిదిద్దుతున్న కోచ్ మనోజ్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ ఇటీవల మనోజ్ సహకారంతోనే సుమారు 14000 మందితో నెల రోజులపాటు శిక్షణ ఇచ్చి ప్రపంచ రికార్డును సృష్టించే అదృష్టం లభించిందని మనోజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జడ్జ్ సునీత కుంచాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. పద్మావతి, టైక్వాండో అసోసియేషన్ చైర్మన్ బసవాపురం లక్ష్మీ నరసయ్య, వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర గుప్తా, ప్రోగ్రాం స్పాన్సర్ డాక్టర్ , బ్లాక్ బెల్ట్ విజేతలు నేహా, గంగాధర్, నాగరాజ్, సిద్ధార్థ, రిత్విక, గోపికృష్ణ,క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి సొసైటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నాగలవంచ గ్రామంలో మొక్కజొన్న కల్లాల వద్ద తిరిగి, రైతులు సమస్యలు అడిగి తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు నరేంద్ర మోదీ ప్రభుత్వం 2225 రూపాయలు మద్దతు ధర ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంతో మార్క్ ఫెడ్ తరఫున ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఖమ్మం జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రైవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధరకే తమ పంటను అమ్ముకోవాల్సి వస్తుందని, రోజుకు ఒక రేటు పెడుతున్నారని తక్కువలో తక్కువ ఒక ఎకరానికి 40000 ఖర్చు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అకాల వర్షం భయంతో ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ఖమ్మం జిల్లాలో సుమారు ఒక లక్ష పదివేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వ అధికారుల అలసత్వం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి డిమాండ్ చేస్తున్నారు. రైతులు బొల్లికొండ యాదయ్య, కందిమల్ల పులయ్య,వెంకట్,నాగరాజు,నల్లమోతు వెంకటేశ్వర్లు తదితరులు రైతులు పాల్గొన్నారు.

## 7వ బెటాలియన్ రిటైర్డ్ ఏఎస్ఐ నేత్రదానం..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన దాస్ (60)అనే డిచ్పల్లి 7వ బెటాలియన్ రిటైర్డ్ ఏఎస్సై శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈమేరకు కుటుంబీకులు ఆయన నేత్రాలను దానం చేయాలని లయన్స్ క్లబ్ సభ్యులకు తెలియజేయగా బోధన్ లయన్స్ క్లబ్ ఆస్పత్రి వైద్యులు ఆయన నేత్రాలను సేకరిం చారు. తమ తండ్రి నేత్రాలతో మరొకరికి చూపు కల్పించి వారి జీవితంలో వెలుగులు నింపాలని ఉద్దేశంతో చేయడం జరిగిందని మృతుని కుటుంబీకులు తెలిపారు.ఎడపల్లి లయన్స్ క్లబ్ సభ్యులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇందులో లయన్ కో ఆర్డినేటర్ సూర్యనారాయణ మెర్సీ, లయన్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్యక్షులు మనోజ్ కార్యదర్శి రాకేష్ వర్మ,ట్రెజరర్ గంగారెడ్డి పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ మంత్రి మాజీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయసలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ , ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు లఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తాడ్కో లూ రోడ్డు లో గల శ్రీనివాస గార్డెన్ లో పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా బాన్సువాడ మండలము, పట్టణ కేంద్రంలోని ముస్లిం మైనార్టీ సోదరులకు కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీనివాస గార్డెన్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. అందుకని మండల, పట్టణ మైనార్టీ సోదరులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు .

## ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

**మార్చ్ 24న ఆశా వర్కర్ల సమస్యలపై చలో హైదరాబాద్ జయప్రదం చేద్దాం**

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపు**

**కాంగ్రెస్ సర్కార్ ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలి**

**పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆశా వర్కర్ల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూర్జహాన్ మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పైన మార్చ్ 24న హైదరాబాద్ జయప్రదం చేయాలని, జిల్లావ్యాప్తంగా ఆశ వర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిందన్నారు. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదన్నారు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18వేలు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరంచాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు, జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశామన్నారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నదన్నారు. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం మార్చి 24 చలో హైదరాబాద్ ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం బడ్జెట్ సమావేశాలలో నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుకన్య, రేణుక, స్వప్న, రాధా, శోభ, గంగామణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మానవ హక్కుల సహాయక సంగం అధ్యక్షుడిగా మోసర్ల శ్రీకాంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్



కామారెడ్డి జిల్లా మానవ హక్కుల సహాయక సంగం జిల్లా అధ్యక్షుడిగా మోసర్ల శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్, కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి సలీం ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ప్రజల హక్కుల కొరకు నిరంతరం పాటుపడతానని తెలిపారు.

## ఆరు కాళ్లతో గొర్రె పిల్ల జననం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా నాగారం మండలం పసునూరు గ్రామంలో వింత సంఘటన చోటు చేసుకుంది. పసునూరు గ్రామంలో ఉప్పుల లింగమల్లు గొర్ల కాపరి ఈరోజు ఉదయం గొర్రెకి ఆరు కాళ్లతో గొర్రె పిల్ల జన్మించింది. దీన్ని చూడటానికి చుట్టు పక్కల ఉన్న వారు ఆశ్చర్యానికి గురైయ్యారు. ఈ ఆరు కాళ్ల గొర్రె పిల్లను చూడటానికి చుట్టు పక్కల వారు వస్తున్నారని ఆ గొర్రెల యజమాని తెలిపారు.

## పిచ్చయ్య చిత్రపటానికి పలువురు నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన తన్నీరు పిచ్చయ్య చిత్రపటానికి పలువు రు నివాళులర్పించారు. కార్యక్రమములో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ ,అంబటి వెంకటి,తన్నీరు రామయ్య , అంబటి ప్రసాద్, కొర్లపాటి జోగయ్య, ఉపాధ్యాయులు,బంధుమిత్రులు ,కుటుంబ సభ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## నూతన బిటి రోడ్డు నిర్మాణం పూర్తి ఉప ముఖ్యమంత్రిభట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సీతంపేట– తిమ్మినేనిపాలెం గ్రామ ప్రజల చిరకాల స్వప్నం అయినటువంటి నూతన బిటి రోడ్డు(వయా శ్రీ గజగిరి పానకాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుండి )నిర్మాణం పూర్తి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి గ్రామ ప్రజల,భక్తుల తరపున, హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు నారపోగు కొండలరావు.

## చిన్నారులకు ఆశీర్వచనాలు




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నేరడగ్రామంలో మట్టచిన్న సైదాశైలజ దంపతుల ఆకాష్ మరియు రాజేశ్వరి పంచకట్టు, పుష్పలంకర్ణ కార్యక్రమం లో పాలుగోన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ .కార్యక్రమంలోసుమన్ టీవీ సీఈఓ నేతాజీ ,మైనారిటీ సెల్ అధ్యక్షులు పాషా , జిల్లా సిపిఐ నాయకులు దుసరి శ్రీ రాములు, సూర్య రిపోర్టర్ వెంకట నరసయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసయ్య ,నేరడగ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## పట్టుబడిన రెండు టిప్పర్ల పై కేసులు...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

సాలూర మండల పరిధిలోని మంధర్నా శివారు మంజీరా లో నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను ఆదివారం ఉదయం పట్టుకున్నట్లు ఎస్సై మచ్చందర్ రెడ్డి తెలిపారు. టిప్ప ర్లను బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్కు వాటిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. క్కడైనా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-03-2025


## అది ఒక మాయాజూదం..!

# ఆ..మత్తులో పడి మీ.. జీవితాలు నాశనం చేసుకోకండి..!



**ఐపిఎల్ బెట్టింగ్స్ ఆత్మహత్యల దాకా తీసుకెల్తాయి..,**

**కుటుంబాలను రోడ్డున పడేస్తాయి..!**

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కే కన్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఐసీసీ నిర్వహించే మ్యాచ్ లు క్రికెట్ ఆట అయితే, ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక బడావ్యాపారం.. లిఆ..మాయలో పడకండి., చిన్న చిన్న చేపలను అమాంతం మింగేస్తాయి జాగ్రత్త.. ఐపిఎల్ మ్యాచ్‌లు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనను కనిపెట్టి ఉండండి, ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి.. లిమీరు పట్టించుకోకుంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే ప్రమాదం ఉంది బీ..కేర్ ఫుల్.. లిమీ కష్టార్జితాన్ని, కన్నబిడ్డల ను బెట్టింగ్ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి, బెట్టింగ్ లకు భవిష్యత్తును బలికానివ్వకండి..ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం.. ఎవరైనా ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన కఠినచర్యలు తప్పవు... మీ..చుట్టుప్రక్కల ఎవరైనా ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్‌లకు పాల్పడితే వెంటనే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించండి. ఐపిఎల్ బెట్టింగ్ పిశాచాన్ని మహబూబాబాద్ జిల్లాలో అడుగుపెట్టకుండా ఉమ్మడిగా అడ్డుకుందాం.మన ప్రజల విలువైన కష్టార్జితాన్ని, విలువ కట్టలేని ప్రాణాలను మనమందరం కలిసి కాపాడుకుందాం...

## భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు ఆదర్శం..

**డివైఎఫ్ఐ, సిఐటియు ఆద్వర్యంలో భగత్ సింగ్ కు ఘన నివాళి**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




భారత స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన ప్రాణత్యాగం నేటితరం యువతకు స్ఫూర్తి దాయకమని డి వై ఎఫ్ ఐ బాలానగర్ మండల కార్యదర్శి చైతన్య పేర్కొన్నారు. ఆదివారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భగత్ సింగ్ కు పూలమాలలు, పువ్వులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'భగత్ సింగ్ అమర్ రహే' అంటూ నినాదాలు ఇచ్చారు. భారత స్వాతంత్రం కోసం భగత్ సింగ్ తో పాటు సుఖదేవ్, రాజా గురు ముగ్గురూ నవ్వుతూ ఉరికంబానెక్కిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు అన్నారు. వారి మరణం భారత దేశ ప్రజల్లో ఎంతో స్వాతంత్ర స్ఫూర్తి, చైతన్యం నింపిందన్నారు. నేటి యువత వారి త్యాగాలను తెలుసుకొని సామాజిక బాధ్యతతో, దేశభక్తితో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం మేధావులు భగత్ సింగ్ చేసిన త్యాగాలను సమాజంలో చాటి చెప్పాలన్నారు. ప్రాథమిక పాఠశాల పాఠ్యపుస్తకాలలో స్ఫూర్తి నింపే భగత్ సింగ్ పాఠ్యాంశం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగన్, మురళీ, చైతన్య రెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు..

# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం

**పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి పాలాభిషేకం**

**మాదిగ అమర వీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ**

**-ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



విస్సంపల్లి గ్రామం ఎమ్ ఆర్ పిఎస్ గ్రామ ప్రెసిడెంట్ కంచనపల్లి ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కుల పెద్దలు ఎం.ఆర్.పి. ఎస్ సీనియర్ నాయకులు ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని శాగంటి రమేష్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణీ చేసుకొని టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్ ఆర్ పి ఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు , సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంచనపల్లి విద్యాసాగర్ మాదిగ, కంచనపెల్లి బాబు మాదిగ , ధర్మారపు ఉపేందర్ మాదిగశాగంటి నర్సయ్య మాదిగశాగంటి శ్రీను మాదిగవిస్సంపల్లి. బాబు మాదిగధర్మారపు దిలీప్ కుమార్ ధర్మారపు వెంకటేష్ శాగంటి. చంద్రయ్య శాగంటి. అశోక్ మాదిగశాగంటి. బక్కయ్యశాగంటి. ఎల్లయ్య మాదిగ శాగంటి మల్లయ్య మాదిగ పుల్లూరి బాలకృష్ణ మాదిగ కొంగ్ర బాలకృష్ణ మాదిగ కొమ్ము.మధు మాదిగ గద్దల. శశి మాదిగహెచ్చు సతీష్ మాదిగ పత్తే పురపు వెంకన్న మాదిగకొంగ్ర రాములు మాదిగమిట్టగడుపుల వీరస్వామి మాధరపు సతీష్ మాదిగ పుల్లూరి వెంకన్న మాదిగ మీసాల నరసయ్య మాదిగ వంగూరి భాస్కర్ మాదిగ వడ్లకొండ.నాగయ్య మాదిగశాగంటి.సాయమ్మ ధర్మారపు ఉపేంద్ర మాదారపు శైలజ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పీస్ రేటు విధానాన్ని రద్దుచేసి 30 రోజుల పని దినాలు కల్పించాలి

**తెలంగాణ విద్యుత్ మీటర్ రీడర్స్ జిల్లా అధ్యక్షులు అదిల్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ విద్యుత్ మీటర్ రీడర్స్ వారి సమస్యలు పరిష్కరించాలని ఆదివారం మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ మీటర్ రీడర్స్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అదిల్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి టిజి ఎన్పిడిసిఎల్ సంస్థను నమ్ముకుని విద్యుత్ మీటర్ రీడర్స్ గా పని చేస్తున్నాం. గ్రత ప్రభుత్వం థర్డ్ పార్టీకి ఇచ్చి మా జీవితాలను అజ్ఞాతం లోనికి నెట్టేశారు. వెట్టి చాకిరితో చాలీచాలని జీతాలతో ఎండ వాన తేడా లేకుండా పని చేస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బ్రతుకులు మారుతాయని అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి బట్టు విక్రమార్కుడు గతంలో వారికి మా సమస్యలు వినతి పత్రం ద్వారా అందజేశాము పీసు రేటు విధానం రద్దు చేసి 30 రోజుల పని దినాలు కల్పించాలి. ఈ విషయంపై ఎమ్మెల్యే మురళి నాయక్ కి వినతిపత్రం అందజేశం వారు సానుకూలంగా స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాను సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవి, బూరుగుల శీను, పసునది విజయ్, మురళి , నాగరాజు, దిలీప్, ప్రవీణ్,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు దోహద పడతాయి

**ఇఫ్తార్ విందు లో పాల్గొన్న వెంకటేష్ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ మసీద్ కమిటీ అధ్యక్షులు షౌకత్ అలీ మున్నా, ప్రధానకార్యదర్శి ముజీబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమలో కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నుండి బిఆర్ ఎస్‌లోకి భారీగా చేరికలు..

**పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..**

**ప్రజలు కాంగ్రెస్ వద్దు, మళ్ళీ కేసిఆరే రావాలని కోరుకుంటూన్నారు..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ డివిజన్ లో రామ్ నరేష్ నగర్ మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ గండవ కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు అబద్దాలతో పబ్బం గడుపుకుంటున్నారని ప్రజలకు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలలో మొండిచే చూపుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బడ్జెట్ ప్రవేశంలో సంక్షేమ పథకాల జాడలేదని ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినట్టుగా బడ్జెట్ తయారుచేసారని సాక్షాత్తు అసెంబ్లీలోనే తుమ్మల నాగేశ్వరరావు రెండు లక్షల పైగా రుణమాఫీ చేయమని చెప్పడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే అన్నారు. అబద్ధపు హామీలతో సర్కారును ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పుతారు. మళ్లీ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ నాయకులు కలీం, శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీలో చేరినవారు వెంకటయ్య, అర్జున్ రెడ్డి, డి రాము, మహేష్, ప్రతాప్ రెడ్డి చిట్టిబాబు, రాములు గౌడ్, మహేందర్, నరసింహ, రవీందర్, నారాయణ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## కాసుల బాలరాజ్ అసత్య ప్రచారాలు మానుకో..

**నీ మనుగడకే మంచిది కాదు ద్రోణవల్లి సతీష్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నిన్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మీడియా సమావేశం నిర్వహించి ద్రోనవల్లి సతీష్ పైన అసత్య ప్రచారాలు మీడియా ముందు ఉంచడం ద్వారా దానికి స్పందిస్తూ మీ వ్యక్తిత్వం సరిగా లేకపోవడం వల్లే యిన్నిసార్లు మీరు ఓడిపోవడం జరిగింది. బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ని తీసుకొని మీరు ఏ దైవం దగ్గరికి వచ్చిన సరే నేను అవినీతి చేయలేదు అని పచ్చి బట్టలతో ఎక్కడానికి సిద్ధంగా ఉన్న దానికి మీరు సిద్ధంగా ఉంటే శాసనసభ్యులను తీసుకొని రాగలరు అని సవాల్ విసిరారు. ఇలాంటి అత్యంత ప్రచారాలు చేయడం మీ మనగడకే మంచిది కాదు అని చెప్పడం జరిగింది. అయిన వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

## శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఉత్సవాలలో పాల్గొన్న ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ యాదవ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ఎక్కల్ దేవ్ కుమార్ యాదవ్ , వైస్ చైర్మన్ ఆర్కే ఎల్లేష్ యాదవ్, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ పూజ కార్యక్రమములో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,వేముల మహేష్ , హనుమంతరావు,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు.

**ఘన నివాళి అర్పించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..**




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

23 ఏళ్ల వయసులోనే ఊరి కొయ్యను ముద్దాడిన వీరుడు భగత్ సింగ్, జనసేన నాయకుడు ప్రేమకుమార్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీసు నందు కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ భగత్ సింగ్ పట్టమునకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేశారని హుస్సేన్ వాలా జైల్లో 23 ఏళ్లు గల భగత్ సింగ్ ని , సుఖదేవ్ , రాజ్ గురువులను ఇదే రోజున రాత్రి 7 గంటలకు ఉరితీసారని, వారు భారతదేశం కోసం ప్రాణం త్యాగం చేసిన యువకులని, బ్రిటిష్ పాలకులు మనుషులను చంపగలిగారు కానీ వారి ఆదర్శాలు కాదన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన నాయకులు వేముల మహేష్ , కొల్లా శంకర్ ,కలిగినీడీ ప్రసాద్, కొల్లా హనుమంతరావు, విశ్వేశ్వరరావు ,సూర్య , క్రాంతి శేఖర్, నాగేశ్వరరావు, చిన్నం దేవ సహాయం, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
24-03-2025
6

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**సోదర భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది**

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది**

**దావత్-ఏ-ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**వర్ధన్నపేట,23మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**
మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్-ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ గల కళ్యాణలక్ష్మి గార్డెన్స్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పాల్గొన్నారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తా యని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందన్నారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, తహసీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు బాయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు తూల్ల రవి, మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మహ్మద్ అఫ్సర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



**ఐనవోలు,23మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**
తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. ఆదివారం ఐనవోలు మండల కేంద్రానికి చెందిన నలుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు సహకారంతో మంజూరు అయిన రూ.1,40,000 ఒక లక్ష నలభై వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు రవీందర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్నహస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు భాస్కర్, మండల, గ్రామ శాఖ నాయకులు సునీల్, సమ్మయ్య, కుమారస్వామి, సంపత్ రెడ్డి, రహీం పాషా, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ...

**కార్యక్రమం లో పాల్గొన్న రోజాదేవి రంగారావు..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



భారత వికాస్ పరిషత్ శాంతినగర్ కూకట్ పల్లి నందు శ్రీ వేద దార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న భాగవత సప్తాహం లో భాగంగా శ్రీ సంపన్ముడుంబై వెంకటాచార్యులు చే గణించిన నూతన సంవత్సర శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ జరిగింది భక్తులందరికి పంచాంగాలు ఉచిత పంపిణి చేశారు ఈ కార్యక్రమం సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండపాక కృష్ణమాచార్య ఆధ్వర్యంలో జరిగింది ముఖ్య అతిథులు అస్తవధాని కులాశేఖరాచార్యులు, సముద్రాల వేణుగోపాల చార్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ సిహేచ్ హనుమంత రావు,వివి నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు , సాధన నర్సింహా చార్యులు, సిహేచ్ కృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు..

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేద్దాం

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు**

**కేయూలో కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి**




**కేయూ,23మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**
భారత జాతీయోద్యమ విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత కుల, మత, దోపిడీ, ఆర్థిక సమానతలకు వ్యతిరేకంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమాలు ఉధృతం చేద్దామని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు, కేయూ గర్ల్స్ హాస్టల్స్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను స్మరిస్తూ వారి చిత్రపటాలకు పువ్వులతో ఘనంగా నివాళి అర్పించి, 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ అతి చిన్న వయసులో నునూగు మీసాల నవయవ్వనంలో భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను లెక్క చేయకుండా ఉరికంబానికి అర్పించి షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మోడీ ప్రభుత్వం భారత జాతీయోద్యమంలో ప్రాణాలర్పించిన జాతీయోద్యమ విప్లవ వీరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో నుంచి తొలగిస్తూ భవిష్యత్ తరాలకు వారి పోరాట సాహసాలు, స్ఫూర్తి, చేసిన త్యాగాలు తెలియకుండా కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదన్నారు. నాడు భారతదేశాన్ని బ్రిటిష్ పాలకులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట దోచుకుంటే, నేడు మోడీ ప్రభుత్వ అండదండలతో ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులు, అనేక బహుళ జాతి కంపెనీలు దేశ సంపదను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి విద్యార్థి, యువత భారత జాతీయ ఉద్యమ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి సమానత్వ సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, గణేష్, వంశీ, సహాయ కార్యదర్శులు, యాదగిరి, చందన, కోశాధికారి సంగీత, యూనివర్సిటీ నాయకులు చారి, పెరియార్, మల్లేష్, శ్రీజ, నరేష్, సాధన, మనోజ్, నవీన్, అంజు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి పెద్ద పట్నంలో పాల్గొన్న మార్నేని దంపతులు

**ఐనవోలు,23మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**



ప్రముఖ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా చివరి ఆదివారం రోజున ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పెద్ద పట్నం, మల్లిఖార్జున స్వామి, బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మ వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మధుమతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మధుమతి దంపతులను కండువా కప్పి సన్మానించారు.

## బాధిత కుటుంబానికి పిఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా పరామర్శ

**వర్ధన్నపేట,23మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**



ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట పిఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా పరామర్శించారు. వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బచ్చల స్వామి ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పోస్టు మార్టం అనంతరం ఆదివారం మృతుడి స్వగృహానికి మృతదేహాన్ని తీసుకురాగా భౌతిక దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట గ్రామ ప్రముఖులు బచ్చల వీరన్న, స్వామి, దేవేందర్, పొన్నం స్వామి, గ్రామ ప్రజలు ఉన్నారు.

## రాజ్యాంగాన్ని అణగదొక్కుతున్న బీజేపీ..

**నీలం మధు ముదిరాజ్..**



టైమ్స్ ఆఫ్ వార్త - పటాన్చెరు

స్వాతంత్ర సమరయోధులను అవమానిస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రవర్తిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కుందన్ బాంక్వెట్ హాల్ లో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జై బాపు - జై భీమ్ జై సంవిధాన్ సమావేశానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి,ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అహింస పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింప చేసిన మహాత్మా గాంధీ తో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడడంతోపాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా "జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్" అభియాన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం, ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశ్యంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర చేయాలని ఏఐసీసీ నిర్ణయించిందన్నారు, కావున గ్రామ గ్రామాన ఈ పాదయాత్ర చేయాలి అని సమావేశంలో పిలుపునిచ్చారు, ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బిజెపి పార్టీ చేస్తున్న అరాచక పాలనను రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సూపర్ కింగ్స్ బోణీ

ముంబై: ఐపిఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ బోణీ కొట్టింది. ఆదివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన తొలి పోరులో 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రచిన్ రవీంద్ర(65), రుతురాజ్ గైక్వాడ్(53)లు అర్ధ శతకాలతో రాణించడంతో ముంబై నిర్ధేశించిన లక్ష్యాన్ని మరో ఐదు బంతులు మిగిలుండగానే అందుకుంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న చెన్నై.. ముంబైని తక్కువ స్కోరుకే కట్టడి చేసింది. సూర్యాకుమార్ యాదవ్(29), తిలక్ వర్మ(31), దిపక్ చాహర్(28)లు తప్ప ముంబై బ్యాటర్లలో మరెవరూ రాణించన లేకపోయారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మెద్ 4 వికెట్లు పడగొట్టగా.. ఖలీల్ అహ్మెద్ 3, నాథన్ ఎల్లిస్, అశ్విన్ తలో వికెట్ దక్కించుకున్నారు.

## 286 కొట్టగా..ఉప్పల్ హోరెత్తగా!

**రాయల్స్‌పై సన్‌రైజర్స్ సూపర్ విక్టరీ**

**అజేయ సెంచరీతో చెలరేగిన ఇషాన్ కిషన్**

**దంచికొట్టిన ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్**

హైదరాబాద్
పరుగుల వరద చూసిన ఉప్పల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో గెలుపొందింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు ఇషాన్ కిషన్ (106 నాటౌట్, 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్సులు) సెంచరీతో, ట్రావిశ్ హెడ్ (67, 31 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులు) అర్ధ సెంచరీతో విశ్వరూపం చూపించారు. నితీశ్ కుమార్ రెడ్డి (30, 15 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), హెన్రిచ్ క్లాసెన్ (34, 14 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అదరగొట్టారు. రికార్డు ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 242 పరుగులే చేసింది. ధ్రువ్ జురెల్ (70, 35 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సులు), సంజు శాంసన్ (66, 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సులు) అర్ధ సెంచరీలతో మెరువగా.. హెట్‌మయర్ (42, 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సులు), శుభమ్ దూబె (34 నాటౌట్, 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సులు) ధనాధన్ షో చేశారు. సెంచరీ హీరో ఇషాన్ కిషన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

పవర్‌ఫుల్ షో
ఓపెనర్లు అభిషేక్ శర్మ (24, 11 బంతుల్లో 5 ఫోర్లు), ట్రావిశ్ హెడ్ (67) సీజన్ తొలి మ్యాచ్‌లోనే తమదైన బాదుడు చూపించారు. ట్రావిషేక్ జోడీ19 బంతుల్లోనే 45 పరుగులు పిండుకుంది. పేసర్ ఫరూకీపై విరుచుకుపడిన అభిషేక్ ఐదు బౌండరీలతో దండెత్తాడు. స్పిన్నర్ తీక్షణ మాయకు అభిషేక్ నిష్క్రమించినా.. పవర్ షో ఆగలేదు. ఇషాన్ కిషన్ (106 నాటౌట్)తో కలిసి హెడ్ ఊచకోత కొనసాగించాడు. తీక్షణపై నాలుగు ఫోర్లు బాదిన హెడ్.. ఏ బౌలర్‌ను వదిలిపెట్టలేదు. ఆరు సిక్సర్లు కొట్టిన హెడ్.. కౌవ్ కార్నర్, లాంగ్ ఆన్, బ్యాక్‌వర్డ్ పాయింట్ సహా ఆరు భిన్న కోణాల్లో బంతిని ఫెన్సింగ్ దాటించాడు. 23 బంతుల్లోనే 50 పరుగులు చేసిన హైదరాబాద్%ొ% 42 బంతుల్లో 100 మార్క్ చేరింది. ట్రావిశ్ హెడ్ ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 21 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో పవర్‌ప్లేలో (6 ఓవర్లు) సన్‌రైజర్స్ 94/1 పరుగులు చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇది ఐదో అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరు.

ఇ'షాన్‌దార్' ఇన్నింగ్స్
తొలిసారి సన్‌రైజర్స్‌కు ఆడుతున్న ఇషాన్ కిషన్ (106 నాటౌట్) అదరగొట్టాడు. ప్రతి బంతిని బౌండరీ దాటించాలనే ఉత్సాహంతో కనిపించిన ఇషాన్.. అజేయ సెంచరీతో చెలరేగాడు. ట్రావిశ్ హెడ్‌తో కలిసి కిషన్ 38 బంతుల్లోనే 85 పరుగులు జోడించాడు. ఈ ఇద్దరు క్రీజులో ఉండగా సన్‌రైజర్స్ 300 కొడుతుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. హెడ్ నిష్క్రమించినా.. కిషన్ దూకుడు తగ్గలేదు. తీక్షణపై ఐదు బౌండరీలు బాది.. జోఫ్రా ఆర్చర్‌కు చుక్కలు చూపించాడు. ఒకో ఓవర్లో ఆర్చర్‌పై మూడు సిక్సులు సంధించాడు. సిక్సర్ల షో తరహాలో రెచ్చిపోయిన ఇషాన్ ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 25 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. శతకం కోసం అతడు మరో 20 బంతులే తీసుకున్నాడు. మరో నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో 45 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు. నితీశ్ కుమార్ రెడ్డి (30), హెన్రిచ్ క్లాసెన్ (34)లతో కలిసి కిషన్ కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు.

14 పరుగుల దూరంలో..!
గత సీజన్ తరహాలోనే తొలి మ్యాచ్‌ను సన్‌రైజర్స్ దూకుడుగా మొదలెట్టింది. ఐపీఎల్‌లో అత్యధిక స్కోరు రికార్డులు నిలకడగా బద్దలుకొడుతూనే ఉంది. 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగులు చేసి.. 300 మార్క్‌కు 14 పరుగుల దూరంలో నిలిచిపోయింది. నితీశ్ కుమార్, హెన్రిచ్ క్లాసెన్‌లు అంచనాలను అందుకున్నారు. నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్‌తో నితీశ్ దండెత్తగా.. క్లాసెన్ ఐదు ఫోర్లు, ఓ సిక్సర్‌తో శివమెత్తాడు. డెత్ ఓవర్లలో సన్‌రైజర్స్ వరుసగా వికెట్లు కోల్పోయింది. నితీశ్, క్లాసెన్ సహా అనికెత్ వర్మ (7, 3 బంతుల్లో 1 సిక్స్), అభినవ్ మనోహర్ (0) వికెట్ చేజార్చుకున్నారు. దీంతో సన్‌రైజర్స్ 300 మార్క్ అందుకోవటం ఈ మ్యాచ్‌లో సాధ్యపడలేదు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే (3/44), మహీశ తీక్షణ (2/52) వికెట్లు తీసుకున్నారు. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ (0/76) అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు.

రాయల్స్ పోరాడినా.. : రికార్డు 287 పరుగుల ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ పోరాడినా ఫలితం దక్కలేదు.సన్‌రైజర్స్ పేసర్ సిమర్‌జిత్ సింగ్ ఆరంభంలోనే రెండు వికెట్లు పడగొట్టాడు. యశస్వి జైస్వాల్ (1), రియాన్ పరాగ్ (4)లను సాగనంపాడు. నితీశ్ రానా (11)ను మహ్మద్ షమి డగౌట్‌కు చేర్చాడు.